epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

యాదాద్రి భువనగిరి



20

ఆదివారం 27 ఆగస్టు 2017






భువనగిరిలో వినాయకుడికి కరెన్సీ దండ వేసిన భక్తులు, ప్రత్యేకరథంపై వినాయకుడు

లోపలి పేజీల్లో...

గణపతి బప్పా.. మోరియా..!

ఇక స్వచ్ఛ పక్వాడా



భావితరాల భవిష్యత్, పరిసరాల సమతుల్యతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్‌ను ముందుకు తీసుకెళ్తోంది. సీజనల్ అంటువ్యాధుల బారిన ఎవరూ పడకుండా ఉండేందుకు స్వచ్ఛ పక్వాడా(పరిసరాల పరిశుభ్రత) పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సెప్టెంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యాశాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

- పక్షం రోజులపాటు పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమం
- విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ల భాగస్వామ్యం
- కేంద్ర నిర్ణయం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ
- పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం





వివరాలు 8లో...

రోగుల తాకిడి ఘనం..

సౌకర్యాలు స్వల్పం

- జిల్లాకేంద్ర ఏరియా ఆసుపత్రిలో పెరిగిన ప్రసవాలు
- స్థలాభావం.. సిబ్బంది కొరత
- సరిపడా పడకలు లేక పాట్లు
- అదనపు మెటర్నటీ వార్డుకు రూ.65లక్షల కలెక్టర్ నిధులు

వివరాలు 6లో...



ఏరియా ఆస్పత్రిలో పేరు నమోదు చేసుకుంటున్న నర్సు



భువనగిరి ఏరియా ఆస్పత్రి



గ్రామీణ యువతకు..

నైపుణ్యాభివృద్ధి

- పంచాయతీకి వంద మంది ఎంపిక
- ఉపాధి, ఉద్యోగాల కల్పన దిశగా కార్యాచరణ
- జిల్లాలో 33వేల మంది యువతకు ప్రయోజనం



వివరాలు 8లో...

ఉమ్మడి జిల్లాలో.. డేరా బాబా

పాగా..



వివరాలు 7లో...

- జాతీయ రహదారిపై రూ.30కోట్లు విలువ చేసే 55 ఎకరాల భూమి

సైబీరియా కొంగల వేటగాళ్ల..


పట్టివేత

- పోలీసులకు అప్పగించిన ధర్మారం గ్రామస్థులు

3

జిల్లాలో కురిసిన వర్షం..

పొంగిన మూసీ



- పలు గ్రామాల రాకపోకలకు అంతరాయం

6

విద్యార్థులకు..

సైబర్ పాఠాలు



- వచ్చే ఏడాది నుంచి 9, 10 తరగతుల వారికి
- పెడదోవపట్టకుండా ముందస్తు చర్యలు
- సైబర్ పీస్ ఫౌండేషన్‌తో ప్రభుత్వం చర్చలు
- నేరాలు అరికట్టడమే లక్ష్యం

7

జనహితమే.. లక్ష్యంగా



ప్రజలకు సేవచేయాలనే సంకల్పం ఉంటే ఒక వినూత్న ఆలోచనకు అంకురార్పణ జరుగుతుంది. ప్రభుత్వం అంటే ప్రజల సొమ్ముతోనే నడిచేది అన్న అవగాహనతో ముందుకెళ్తున్నారు కలెక్టర్ సురేంద్రమోహన్. ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందని ప్రజల్లో నమ్మకం కల్గించడానికి జనహిత కార్యాక్రమాన్ని మొదలుపెట్టారు. జులై 19న సూర్యాపేట కలెక్టరేట్‌లో నూతనంగా రిసప్షన్ సెంటర్‌ను ప్రారంభించారు. కేవలం ప్రతిసోమవారం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవడానికి ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి ప్రజలు వస్తుంటారు. కేవలం సోమవారం మాత్రమేకాక ప్రతిరోజూ ఫిర్యాదు చేసుకోవడానికి జనహితను ప్రారంభించారు. రాష్టంలో మొట్టమొదటగా సూ ర్యాపేటలోనే జనహితను ప్రారంభించారు.

-ఆంధ్రజ్యోతి, సూర్యాపేట



రాష్టంలోనే ఆదర్శంగా 'జనహిత'
ప్రజాసమస్యలకు తక్షణ పరిష్కారం
సంతృప్తి వ్యక్తం చేస్తున్న అర్జీదారులు

60శాతం అర్జీదారులు సంతృప్తి..

జనహితలో ఏసమస్యలైనా ఫిర్యాదు చేయవచ్చు. రోడ్డ నిర్మాణాలు, వీధిలైట్లు, మరుగుదొడ్లు, ప్రభుత్వం నుంచి వచ్చే వ్యక్తిగత లబ్ధితోపాటు సమాజ శ్రేయస్సుకోసం కూడా ఫిర్యాదు చేయవచ్చు. గ్రామాల్లో రోడ్డ బాగాలేకున్న, వీధిదీపం వెలగకున్నా, నిర్మాణాల్లో నాణ్యతలేకున్నా ఫిర్యాదు చేయవచ్చు. ఆన్‌లైన్, ఈ-మెయిల్, వాట్సప్, కాల్‌సెంటర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరిస్తారు. చదువురాని వారు ఉంటే నేరుగా కలెక్టరేట్ కార్యాలయంలోని రిసెప్షన్ కౌంటర్‌లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నేరుగా ఫిర్యాదులు స్వీకరించి అర్జీ నెంబర్‌కూడా ఇస్తారు. ఫిర్యాదు చేసిన వారు 10రోజుల తరువాత ఫోన్ చేసి వారి సమస్యలు ఎంతవరకు వచ్చాయో తెలుసుకోవచ్చు. వచ్చిన ప్రతిఫిర్యాదును నమోదు చేసుకుని సంబందిత శాఖల అధికారులకు వెంటనే పంపిస్తారు. ఫిర్యాదులు పరిష్కరించేందుకు నిర్ధిష్ట సమయం కూడా ఉంటుంది. ఉదాహరణకు ఆరోగ్యశ్రీ కార్డు వారం రోజుల్లో ఇవ్వాలి, భూమి సర్వే ఉంటే 10రోజులు, కోర్టు వివాదాలుంటే 2నెలల్లో సమాధానమివ్వాలి.

జిల్లాలో ఇప్పటివరకు కేవలం జనహితలో 1905 ఫిర్యాదులు రాగా 1113 ఫిర్యాదులను పరిష్కరించారు. 792 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. రెవెన్యూ శాఖకు 889 దరఖాస్తులు రాగా 491పరిష్కరించారు. 398పెండింగ్‌లో ఉన్నాయి. పౌరసరఫరాల శాఖకు 37దరఖాస్తులు రాగా, 34పరిష్కారమయ్యాయి. మూడు పెండింగ్‌లో ఉన్నాయి. విద్యాశాఖకు సంబబందించి 97 దరఖాస్తులు రాగా, 67పరిష్కారమై 24పెండింగ్‌లో ఉన్నాయి. గృహనిర్మాణశాఖకు 57దరఖాస్తులు రాగా 16 పరిష్కారమయ్యాయి. 41 పెండింగ్‌లో ఉన్నాయి. వైద్యారోగ్యశాఖకు మొత్తం 26దరఖాస్తులు రాగా 19 పరిష్కారమయ్యాయి. 7పెండింగ్‌లో ఉన్నాయి. బీసీ సంక్షేమశాఖకు 36దరఖాస్తులు రాగా 30 పరిష్కారమై, 6మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. పోలీసు శాఖకు సంబందించి 36దరఖాస్తులు రాగా 31 పరిష్కారమై, 5పెండింగ్‌లో ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖకు సంబందించి 108 దరఖాస్తులు రాగా 40పరిష్కారమై, 68 పెండింగ్‌లో ఉన్నాయి. మున్సిపల్ శాఖకు సంబందించి 58దరఖాస్తులు రాగా 32పరిష్కారమై, 26 పెండింగ్‌లో ఉన్నాయి. విద్యుత్ శాఖకు సంబందించి 33దరఖాస్తులు రాగా 24పరిష్కారమై, 9పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామీణ అభివృద్ధి శాఖకు 142దరఖాస్తులు రాగా, 103పరిష్కారమై, 39పెండింగ్‌లో ఉన్నాయి. సాంఘీక సంక్షేమ శాఖకు 34దరఖాస్తులు రాగా, 34పరిష్కారమయ్యాయి. రవాణా, ఆర్‌అండ్‌బి శాఖకు 38దరఖాస్తులు రాగా 22పరిష్కారమయ్యాయి. 16పెండింగ్‌లో ఉన్నాయి. గిరిజన సంక్షేమశాఖకు 27దరఖాస్తులు రాగా 22పరిష్కారమయ్యాయి, 5పెండింగ్‌లో ఉన్నాయి. స్త్రీ, శిశుసంక్షేమశాఖకు 74దరఖాస్తులు రాగా 29 పరిష్కారమై, 45పెండింగ్‌లో ఉన్నాయి. నీటిపారుదల శాఖకు 13దరఖాస్తులు రాగా 13 పరిష్కారమయ్యాయి. పరిశ్రమల శాఖకు 13 దరఖాస్తులు రాగా, 12 పరిష్కారమై, 1పెండింగ్‌లో ఉంది. వ్యవసాయ శాఖకు 11దరఖాస్తులు రాగా 7పరిష్కారం అయ్యాయి. 4పెండింగ్‌లో ఉన్నాయి. ఉద్యానవన శాఖకు 2దరఖాస్తులు రాగా, 1పరిష్కారమై, 1పెండింగ్‌లో ఉన్నాయి. మార్కెటింగ్ శాఖకు 2దరఖాస్తులు రాగా, 2పరిష్కారం అయ్యాయి. పశువైద్యశాఖకు సంబందించి 12దరఖాస్తులు 12 పరిష్కారమయ్యాయి.

ఉన్నత విద్యాశాఖకు 6దరఖాస్తులు రాగా 1పరిష్కారమై, 5పెండింగ్‌లో ఉన్నాయి. లేబర్, ఎంప్లాయిమెంట్ శాఖకు 7దరఖాస్తులు రాగా 7పరిష్కారమయ్యాయి. దేవాదాయ శాఖకు 4దరఖాస్తులు రాగా 4పరిష్కారమయ్యాయి. ప్లానింగ్ శాఖకు 8దరఖాస్తులు రాగా,8 పెండింగ్‌లో ఉన్నాయి. ఎక్సైజ్ శాఖకు 22దరఖాస్తులు రాగా 18 పరిష్కారమై 4పెండింగ్‌లో ఉన్నాయి. సీఎంవో శాఖకు 6దరఖాస్తులు రాగా, 1పరిష్కారమై, 5పెండింగ్‌లో ఉన్నాయి. గనుల శాఖకు 5దరఖాస్తులు రాగా 3పరిష్కారమై 2పెండింగ్‌లో ఉన్నాయి. ఇతర శాఖలకు సంబందించి మరో రెండు దరఖాస్తులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి.



ఇంటికే వెళ్లి కార్డుల పంపిణీ...

సూర్యాపేట జిల్లాకేంద్రానికి సమీపంలో ఉన్న ప్రజల వద్దకే అధికారులే వెళ్లి పథకాలను అందజేస్తున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కోదాడకు వెళ్లి ఆరోగ్యశ్రీకార్డును స్వయంగా అందజేశారు. అలాగే వికలాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ కూడా ఒక వాహనం పెట్టి నేరుగా లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి ఇస్తున్నారు. దీంతో ప్రజలకు ప్రభుత్వం, అధికారులపై నమ్మకం పెరిగింది. కార్పొరేట్ ఆఫీస్ తరహాలో సూర్యాపేట కలెక్టరేట్‌కు వెళ్లగానే కుడివైపున హెల్ప్‌లైన్ కేంద్రం(రిసెప్షన్) ఏర్పాటుచేశారు.

అక్కడ నిరంతరం అర్జీలు స్వీకరిస్తారు. ఏసీ గదులను అమర్చి, తాగునీటి సౌక ర్యం కూడా అర్జీదారులకు కల్పించారు. ఆన్‌లైన్‌లో www.janahita.telangana.gov.in ఫిర్యాదు చేయవచ్చు.ఈమెయిల్ ద్వారా janahita@telangan.gov.in ఫిర్యాదు చేయవచ్చు. కాల్‌సెంటర్, వాట్సప్‌లను 9494181920 ఫోన్‌నంబర్‌కు పంపాలి. పంపిన ఫిర్యాదులను సంబందిత శాఖకు వెంటనే వెళ్తాయి. ఆన్‌లైన్‌లో నేటివరకు 115అర్జీలు రాగా, వాట్సప్ ద్వారా 246, ఈమెయిల్ ద్వారా 35, కాల్‌సెంటర్‌కు 476 నేరుగా కలెక్టరేట్‌కు వచ్చి 1040దరఖాస్తులు అందజేశారు.



కోదాడలో అప్పటికప్పుడు ఆరోగ్యశ్రీ కార్డును అందజేస్తున్న కలెక్టర్

స్వయంగా పర్యవేక్షిస్తున్న కలెక్టర్...

ప్రతిరోజు జనహితలో వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ సురేంద్రమోహన్ పరిశీలిస్తున్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలు ఏ దశలో ఉన్నాయో, ఎప్పటికపుడు విచారణ చేసి అధికారులకు అదేశాలిస్తున్నారు. ఒకవేళ ఫిర్యాదుదారుడు సమస్య ప్రభుత్వం పరిష్కరించక పోతే దానికి గల కారణాలను కూడా అధికారులు ఫోన్‌ద్వారా తెలియజేస్తున్నారు. జనహిత ద్వారా సుదూర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కలెక్టరేట్ కార్యాలయానికి రాకుండా ఖర్చును, సమయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. అంతేగాక, కేవలం ఫోన్లద్వారానే తమ సమస్య ఎంత వరకువచ్చిందో తెలుసుకోవచ్చు.

సమస్యలను పరిష్కరిస్తాం...

ప్రజాసమస్యలను వీలైనంత తొందరలో పరిష్కరిస్తాం. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా జనహితను ప్రవేశపెట్టాం. జనహితకు వచ్చిన ఫిర్యాదుల్లో 60శాతం పరిష్కరించాం. జనహిత వలన ప్రజలకు సంబందించిన డబ్బు, సమయం వృథాకాదు. ప్రభుత్వం ప్రజలకోసమేనన్న భావన ఏర్పడుతుంది.

- సురేంద్రమోహన్, కలెక్టర్





జనహిత కేంద్రంలో ఫిర్యాదులను నమోదు చేసుకుంటున్న ప్రజలు



జనహిత ఫిర్యాదుదారుడికి ట్రైసైకిల్ అందజేస్తున్న కలెక్టర్

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే కిషోర్‌కుమార్



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

మోత్కూరు: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మండలం పాలడుగు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించి ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీల పాలనలో తెలంగాణలో పల్లె జీవనం విచ్ఛిన్నమైందని ఆరోపించారు. విచ్ఛిన్నమైన పల్లె జీవనాన్ని పునర్‌జీవింపజేసేందుకు మూడేళ్ళుగా సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. గ్రామంలో రూ.పది లక్షలతో నిర్మించనున్న స్మశాన వాటిక నిర్మాణానికి శంకుస్థాపన చేసి, రూ.పది లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించారు. స్మశాన వాటికలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మోత్కూరు మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎంపీపీ ఓర్సు లక్ష్మీ, టీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు టి.మేఘారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కల్వల ప్రకాశ్‌రాయుడు, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల పార్టీ అధ్యక్షులు కొణతం యాకూబ్‌రెడ్డి, పొన్నాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ నిమ్మల వెంకటే శ్వర్లు, ఎంపీటీసీలు జంగ శ్రీనివాస్, పి.విష్ణుమూర్తి, నాయకులు మర్రి అనిల్‌కుమార్, కొంపెల్లి శ్రీరాములు, పబ్బు బుచ్చిరాములు, తహసీల్దార్ జి.దశరథ, ఎంపీడీవో కె.వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన సింగిరెడ్డి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే టీఆర్‌ఎస్‌లో చేరారు.

మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో శనివారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేషుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు స్థానికులు ఎల్గు సోమయ్య, కోఆప్షన్ సభ్యుడు అస్రఫ్‌జాని, సత్తయ్య, గుండు యాదయ్య, బి.వెంకటేష్, ఉదయ్‌కుమార్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, నర్సిరెడ్డి, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

సైబీరియా కొంగల వేటగాళ్ల పట్టివేత

● పోలీసులకు అప్పగించిన గ్రామస్థులు

అడ్డగూడూరు: సైబీరియా కొంగలను వేటాడుతున్న వేటాగాళ్లను పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలోని ధర్మారం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సైబీరియా కొంగలు ప్రతి యేటా యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లోని ధర్మారం చెరువుకు వలస వస్తుంటాయి. ఇక్కడ వేసవి కాలం ఉన్నప్పుడు అక్కడ (సైబీరియాలో) చలి ఎక్కువగా ఉండడంతో ఇక్కడ గుడ్డుపెట్టి పొదిగి పిల్లలను తీసుకెళ్లడానికి వస్తాయి. ఈ సంవత్సరం సైతం వేసవిలో కొంత ఆలస్యంగా ఇక్కడికొచ్చాయి. అరుదుగా కనుపించే ఈ కొంగలు చూపరులను ముచ్చట గొల్పుతాయి. ఇక్కడ వర్షాలు ప్రారంభమైనప్పటికీ వేడి పెద్దగా తగ్గకపోవడం, వచ్చేప్పుడు ఆలస్యంగా రావడంతో సైబీరియా కొంగలు ఇంకా ధర్మారం చెరువు నుంచి తిరిగి వెళ్లలేదు. పక్షుల వేటగాళ్ల కన్ను ప్రస్తుతం వీటిపై పడింది. సుమారు వారం రోజులుగా రోజూ రాత్రివేళ ఒక ఆటో ధర్మారం చెరువు సమీపాన ఆగి ఉంటున్నా గ్రామస్తులు పెద్దగా పట్టించుకోలేదు. శుక్రవారం రాత్రి సుమారు 8-30గంటలకు చెరువు సమీపాన ఆటో ఆగి ఉంది. గ్రామ సర్పంచ్ భర్త, జీవవైవిధ్య కమిటీ సభ్యుడైన మందుల కృష్ణ ఆ ఆటోను గమనించారు. అందులో ఉన్న వ్యక్తులను ఎవరు మీరు ఇక్కడ ఏం చేస్తున్నారని ప్రశ్నించగా వారు దురుసుగా సమాధానం చెప్పారు. ఎవరు మీరు పోలీసులకు చెబుతానని ఆయన నిలదీయగా తాము కొంగలను పట్టేవారమని, అన్ని చెరువుల్లోనూ తమకు కొంగలను పట్టే హక్కు ఉందని వారు అతన్ని దబాయించారు. వారు ఆరుగురు వ్యక్తులు ఉన్నారు. ఆయన పోలీసులకు సమాచారం అందించడానికి ప్రయత్నించగా పోలీసులు స్పందించకపోవడంతో 100కు సమాచారం ఇచ్చారు. దీంతో అడ్డగూడూరు ఏఎస్‌ఐ బాసు అక్కడకొచ్చి విచారించగా అప్పటికే వారు సుమారు 30కొంగలను పట్టుకొచ్చి కాళ్లు కట్టి ఆటోలో పడేశారు. వాటిని నీళ్లలోంచి గుంజుక రావడంతో అవి తడిసి ముద్దయ్యాయి. అందులో నాలుగైదు చనిపోయాయి. ఈలోగా కొందరు గ్రామస్తులు అక్కడకు చేరుకుని వారం పది రోజులుగా ఇక్కడ రోజూ ఆటో ఆగుతుందని చెప్పారు. చనిపోగా మిగిలిన కొంగలను వదిలేసి వేటగాళ్లను, ఆటోను పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లారు. వేటగాళ్ల కేతేపల్లి మండలానికి చెందిన వారుగా చెబుతున్నారు. కొంగల మాంసాన్ని హోటళ్లకు అమ్ముతున్నారని తెలుస్తోంది. రాత్రే వారిని స్టేషన్ బెయిల్‌పై విడిచి పెట్టినట్టు పోలీసులు తెలిపారు. విదేశీ పక్షులను వేటాడి హోటళ్లకు మాంసాన్ని విక్రయించే వేటగాళ్లను కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ధర్మారం చెరువులో వేటగాళ్లు పట్టిన సైబీరియా కొంగలు

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

మోత్కూరు: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గణేషుని మండపాలు నిర్మించి ఆకర్షనీయంగా అలంకరించారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ..

మట్టి విగ్రహాలనే పూజించాలని ప్రజల్లో అవగాహన కల్గిస్తున్న రెడ్‌క్రాస్ సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలో సుమారు వెయ్యి మట్టి విగ్రహాలను తయారు చేయించి భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. మోత్కూరులోని హైస్కూల్ చౌరస్తా, పాత బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తాలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా కన్వీనర్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి, చింతల సత్యనారాయణరెడ్డి, అనిల్, మరియన్న, రామకృష్ణ, ఉపసర్పంచ్ జి.నర్సిం హ, రామచంద్రు, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరులో: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు

పోలీసుల అదుపులో తప్పిపోయిన బాలుడు



గణేష్

ఆలేరు: 7నుంచి 8ఏళ్ల వయసు ఉండి తప్పిపోయిన బాలుడు యాదాద్రి జిల్లా ఆలేరు పోలీసుల అదుపులో ఉన్నాడు. శుక్రవారం రాత్రి జనగాం జిల్లా పోలీసులకు దొరికిన ఈ బాలుడు పేరు, ఊరు వివరాలు అడుగగా ఊరు ఆలేరు, పేరు గణేశ్ అని మాత్రమే చెప్పాడు. దాంతో అక్క డి పోలీసులు ఆ బాలుడిని ఆలేరు ఎస్‌ఐ ఎం.నర్సింహులుకు అప్పగించారు. మీ ఇల్లు ఎక్కడో చూపించమని బాలుడిని పోలీసుల వ్యాన్‌లో తీసుకుని పట్టణమంతా తిప్పినా ఇల్లు మాత్రం చూపించలేదు. అమ్మానాన్నలు చనిపోయారని చెపుతున్నాడని తెలిపారు. ఈ పోటోలో కనిపిస్తున్న బాలుడి ఆచూకీ తెలిసిన వారు ఆలేరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాల్సిందిగా ఎస్‌ఐ కోరారు.

టీమాస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ

మోత్కూరు: భువనగిరిలో ఈ నెల 29న జరుగనున్న టీమాస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మండల టీమాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో పోరాడి తెలంగాణ సాధించుకోగా సమాజంలో 93 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీల సామాజిక, ఆర్థిక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. టీమాస్ ఆవిర్భావ సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మోత్కూరు దేవేంద్రాచారి, మారోజు సత్యనారాయణ, బొల్లు యాదగిరి, వెంకటయ్య, మారయ్య, యాదగిరి, డి.సుదర్శన్, పోచం భిక్షపతి, గుండు వెంకటనర్సు, బరిగెల నారాయణ, శేషయ్య, కూరెళ్ల రాములు, పి.రమేష్, కె.నర్సయ్య, గంగయ్య, బ్రహ్మాచారి, జి. భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ రిజర్వేషన్ల వర్గీకరణ పై హర్షం

మోత్కూరు: ఓబీసీ రిజర్వేషన్లను వర్గీకరించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించడం పై బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఓబీసీ జాబితాలో ఉన్న 2600 కులాలకు వర్గీకరణ నిర్ణయంతో సమన్యాయం జరుగుతుందన్నారు. నాయకులు ఎ.నరేష్, చాంద్, శ్రీకాంత్, నవ్య, ధనలక్ష్మీ, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

దేవులపల్లి రామానుజరావు జయంతి

మోత్కూరు: డాక్టర్ దేవులపల్లి రామానుజరావు తెలుగుకు తొలి దివిటీగా నిలిచారని, ఆంధ్రసారస్వత పరిషత్, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి సంస్థల వికాసానికి ఎంతో కృషి చేశారని తెలుగు భాషా చైతన్యసమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కోమటి మత్స్యగిరి కొనియాడారు. శుక్రవారం రామానుజరావు శత జయంతి సందర్భంగా మండల కేంద్రంలో రామాజరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో చేతరాశి వెంకన్న, బుంగపట్ల ప్రభా కర్, సోమేశ్వర్, సతీష్‌చారి, జనార్ధన్, నర్సింహ, నవీన్ పాల్గొన్నారు.

ఆవిర్భావ సభ జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

ఆలేరు : ఈనెల 29న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న టీమాస్ ఫోరం ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని కోరుతూ సామాజిక ప్రజా సంఘాల కార్యకర్తలు శనివారం పట్టణంలో బైక్ ర్యాలీ తీశారు. అంతకుముందు సభకు సంబంధించిన వాల్‌పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ నర్సింహులు మాట్లాడారు. భువనగిరిలో జరిగే టీమాస్ ఫోరం ఆవిర్భావ సభకు సామాజిక ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, రమేష్, అశోక్, అజయ్, పౌల్, ఎక్బాల్, రాజేష్, నవీన్, నరేశ్, గణేశ్, బాలయ్య పాల్గొన్నారు.

'ఆరుట్ల' దంపతుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

ఆలేరు : నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, జమిందారు, జాగీర్దార్ వ్యవస్థ నిర్మూలనకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి ప్రజల ధన, మాన ప్రాణాలు కాపాడిన పోరాట యోధులు ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవి దంపతుల పోరాట జీవిత చరిత్రను నేటి తరానికి అందించేందుకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శనివారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరుట్ల రామచంద్రారెడ్డి 32వ వర్ధంతి సభలో మాట్లాడారు. భూమి, భుక్తి, విముక్తి కోసం బంధుకు చేతగోని నిజాం నవాబు పాలన అంతం కోసం వీరోచిత పోరాటం నడిపిన ఘనత ఆరుట్ల దంపతులకే దక్కుతుందన్నారు. నేటి తరానికి వారు ఆదర్శమూర్తులని పేర్కొన్నారు. ముందుగా గ్రామంలోని ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవీ స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు అయిలి సత్తయ్య, ఆరుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఆరుట్ల సుశీలాదేవి, సీపీఐ మండల కార్యదర్శి చెక్క వెంకటేశ్, నాయకులు సోంటెం సోములు, సోమ లింగం, పేరపు రాములు, మాటూరి జానమ్మ, పోతు ప్రవీణ్, బి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీమాస్ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

యాదాద్రి రూరల్ : జిల్లాకేంద్రంలో ఈ నెల 29న నిర్వహించే టీమాస్ ఆవిర్భావ సభ పోస్టర్‌ను సంఘం నాయకులు శనివారం పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు సురుపంగ శివలింగం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించడంతో 93శాతమున్న ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఎంబీసీలు, మైనార్టీలు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో టీమాస్ ఫోరం నాయకులు పాప ట్ల నరహరి, పులెపాక భిక్షపతి, బబ్బూరి పోశెట్టి, కొన్నె వెంకటేశ్, కందుల మల్లేశం, చల్లూరి యాదగిరి, ఇస్తారి, వెంకటేశం, కానుగంటి రాంచందర్ పాల్గొన్నారు.

ఘనంగా కాటమయ్య బోనాలు

యాదాద్రి రూరల్‌: గుట్ట గ్రామపంచాయితీ పరిధిలోని యాదగిరిపల్లిలో గౌడ కులస్థులు తమ కులదైవం కాటమయ్యకు ఘనంగా బోనాల వేడుకలను శుక్రవారం రాత్రి నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తు ఆట పాటలతో బోనాలను ఎత్తుకుని ఆలయం వరకు తరలివెల్లి నైవైద్యం, పాలకాయాలను సమర్పించి మొక్కులు చెల్లించకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీస కృష్ణగౌడ్, వార్డ సభ్యులు కోల కావేరివెంకటేశ్‌గౌడ్, శిఖ శర్మిలశ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మిట్ట వెంకటయ్యగౌడ్, ర్యాకల రాజు,మిట్ట మధు, మిట్ట అరుణ్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'వచ్చే ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌దే అధికారం'

మోటకొండూర్ : వచ్చే ఎన్నికల్లో మళ్ళీ టీఆర్‌ఎస్‌దే అధికారమని, సీఎం కేసీఆర్ చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలతో ప్రజలంతా తమవైపే మొగ్గు చూపుతున్నారని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆమె మండల పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో 17మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. అంతకుముందు యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ శ్రీనివాస్, వంగాల మహేందర్ ఆధ్వర్యంలో మం డల కేంద్రంలో బైక్ ర్యాలీ తీసి పెద్ద ఎత్తున టీఆర్‌ఎస్‌లో చేరా రు. చందెపల్లి గ్రామం నుంచి కళ్లెం శ్రీధర్, ఆరెగూడెం గ్రామానికి చెందిన కొల్లూరి శ్రీహరి ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణమూర్తి, గుట్ట ఎంపీపీ స్వప్న, జడ్పీటీసీలు కర్రె కమలమ్మ, గంగపురం మల్లేశ్, పాల్గొన్నారు.

డీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా మహేష్

తుర్కపల్లి : డీటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు భాస్కర్ ప్రధాన కార్యదర్శి సత్తయ్యల సమక్ష్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మండల అధ్యక్షుడిగా సీహెచ్.మహేశ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా ప్రవీన్, సుజాత, కార్యదర్శులుగా శశికాంత్, సోక్రాత్, కేశనాగులు, జిల్లా కౌన్సిలర్లను ఎన్నుకున్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు



బొమ్మలరామారం : ఉత్సవాల్లో పాల్గొన్న యువకులు



ఆలేరు : కాశీబుగ్గచెరువును పరిశీలిస్తున్న తరుణ్ జోషి

ఆలేరు : వినాయక చవితి పర్వదినాన్ని మండలంలోని ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మట్టి గణేశులను ఏర్పాటు చేసి తమను చల్లగా చూడాలని ప్రార్థించారు. ఆలేరు, కొలనుపాక, గుండ్లగూడెం, రాఘవాపురం, బహదూర్‌పేట, మంతపురి, శర్బనాపురం, గొలనుకొండ, తూర్పుగూడెం, శారాజీపేట, కొల్లూరు, టంగుటూరు, మందనపల్లి, సాయిగూడెం, పటేల్ గూడెం గ్రామాల్లో గణేశ్ ఉత్సవ సమితిల ఆధ్వర్యంలో వాడవాడల గణేశ్ మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆలేరులోని శాంతినగర్, రాంశివాజీనగర్, పోచమ్మవాడ, రంగనాయక వీధి, సంతోష్‌నగర్, భారత్ నగర్, క్రాంతినాగర్, శివాలయం వీధి, సుభాష్‌నగర్, ఆదర్శనగర్‌లలో ఉత్సవ సమితిలు భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రులు జరుపుకున్నారు. ఆలేరు మండలంలో పలు చోట్ల ఉత్సవ సమితిలు ఏర్పాటు చేసిన గణనాథుల మండపాలకు విద్యుత్ శాఖ నుంచి అనుమతి తీసుకుని విద్యుత్ కనెక్షన్ పొందాలని , ట్రాన్స్‌కో మండల ఏఈ అనిల్‌కుమార్ కోరారు.

చెరువులు పరిశీలించిన తరుణ్‌జోషి

గణనాథుల నిమజ్జనం కోసం రాచకొండ పోలీస్ కమిషనరేట్ జాయింట్ కమిషనర్ తరుణ్ జోషి శుక్రవారం ఆలేరు, మోటకొండూర్ మండలాల్లో పర్యటించి పలు చెరువులను పరిశీలించారు. ఆలేరు మండలం రాఘవాపురంలోని కాశీబుగ్గ చెరువు , మోటకొండూరు మండలం ఇక్కుర్తిలోని బండ చెరువును ఆయన పరిశీలించి గణేశ్‌ల నిమజ్జనానికి ఈ రెండు చెరువులు అనువుగా ఉన్నట్టు గుర్తించారు. ఈసందర్భంగా రాఘవాపురంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో తరుణ్ జోషి పూజలు చేశారు. అంతకు ముందు ఆలేరు హైస్కూల్ సమీపంలోని 163వ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టును ఆయన పరిశీలించారు. ఆయన వెంట డీసీపీ పాలకుర్తి యాదగిరి, భువనగిరి జోన్ ఏసీపీ మోహన్‌రెడ్డి, గుట్ట సీఐ ఆంజనేయులు, ఎస్‌ఐ నర్సింహులు ఉన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వినాయకచవితి సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాలల్లో వివిధ రూపాల్లో గల వినాయకులను మండలాలల్లో ప్రతిష్టించారు. ఉత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, పలువురు నాయకులు హాజరై పూజలు చేశారు.

తుర్కపల్లి : మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు.

యాదాద్రి రూరల్ : చవితి పండుగ పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల్లో గణనాథులు శుక్రవారం రాత్రి కొలువుదీరారు. నిర్వాహకులు పోటాపోటీగా మండపాలు, వివిధ రకాల రూపాల్లో గణపయ్యలను ఏర్పాటు చేశారు. 9రోజులు నిర్వహించే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు.

స్వచ్ఛంద సంస్థలు క్రీడల శిక్షణ నిర్వహించాలి



రగ్బీ ఆడుతున్న ఆసేతిలియా కోచ్‌లు, స్థానికులు

యాదాద్రి రూరల్ : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికితీసేందుకు స్వచ్ఛంద సంస్థలు శిక్షణ క్రీడలు నిర్వహించాలని ఎస్‌ఐ లింగయ్య కోరారు. తెలంగాణ రగ్బీ అసోసియేషన్, జిల్లా రగ్బీ అసోసియేషన్ సౌజన్యంతో యా దాద్రి స్పోర్ట్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు శనివారం పట్టణంలో పాత హై స్కూల్ మైదానంలో రగ్బీ ఆటపై ఆస్ట్రేలియాకు చెందిన అం తర్జాతీయ శిక్షకులు డేవిడ్, అలైన్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో వనం రాజారాములు, విజ్ఞాన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రాంరెడ్డి, ప్రోగ్రాం ఇన్‌చార్జి, యాదాద్రి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బీబినగర్ లక్ష్మయ్య, రేగు బాలనర్సయ్య, ఎన్‌జీవో సురపంగ శివలింగం, తెలంగాణ అసోసియేషన్ జాయింట్ డైరెక్టర్ శేషు, ముఖేష్, అజయ్‌చాదర్, సీనియర్ క్రీడాకారులు అరుణ్, వెంకటేష్, పీఈటీలు ప్రేమలత, సౌజన్య, నరేష్, పరుశరాములు, అజయ్, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

మోటకొండూర్ : సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభు త్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పీసరి తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్ కృష్ణమూర్తికి శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సూచించారు.

శామీర్‌పేట్‌చెరువు రిజర్వాయర్ చేసి సాగు నీరందించాలి

బొమ్మలరామారం : శామీర్‌పేట్ చెరువును రిజర్వా యర్ చేసి సాగు నీరందించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు పీవీ. శ్యాంసుందర్‌రావు అన్నారు. మండలంలోని రంగాపూర్ చౌరస్తాలో గల సూర్య ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అత్యంత కరువు మండలంగా పేరొందిన బొమ్మలరామారం మండలానికి సాగు నీరందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందన్నారు. బొమ్మలరామారం మండలంతో పాటు, బీబీనగర్, భువనగిరి మండలాలకు సాగు నీరు అందించే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని కేసీఆర్ చిత్తశుద్ధి ఉంటే శామీర్‌పేట చెరువును రిజర్వాయర్ చేసి సాగు నీరు అందించాలని లేని యెడల బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో పాటు అఖిలపక్ష నాయకులతో కాలిసి భారీ బహిరంగ సభలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మాదిరెడ్డి సుభాష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎలబోయిన రవిశంకర్, రంగా రామాగౌడ్, గోపాల్, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు భూపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, నాయకులు గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాసం వెంకటేశ్వర్లు

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ16, సొరకాయ10, టమాట40, చిక్కుడు36, క్యాప్సికం48, మిర్చి(సన్న)28, మిర్చి(దొడ్డు)40, క్యారెట్40, క్యాబేజీ28, బెండ30, దొండ32, చామగడ్డ32, బీర28, కాకర36, ఆలుగడ్డ20, వంకాయ30, బీట్ రూట్30, గోకర28, బీన్స్30, ఉల్లిగడ్డలు తెల్లవి-26, ఎర్రవి-28.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - నక్షత్రం

విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

భువనగిరి రూరల్ : భువనగిరి మండలం వీరవెల్లి బస్ స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన ఏసుక్రీస్తు విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బిషప్ గోవిందు జోజే, ఫాస్టర్ గ్రేగోరి, బీఎస్పీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. ఈ విషయమై కలెక్టర్ అనితారామచంద్రన్, డీసీపీ యాదగిరి, ఏసీపీ మోహన్‌రెడ్డి, భువనగిరి రూరల్ ఎస్ఐ రాజశేఖర్‌ను వేర్వేరుగా కలిసి శనివారం వినతి పత్రం అందించారు. పథకం ప్రకారం కొద్ది మంది దుండగులు ఏసుక్రీస్తు విగ్రహాన్ని ధ్వంసం చేశారని వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సర్పంచ్ రేగు వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ కంచి మల్లయ్య, సర్దార్ దుర్గాప్రసాద్, ఫాదర్ పిలిప్, క్రిస్టియన్ ప్రతినిధులు ఉన్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు


భువనగిరి పట్టణంలో పూజలు చేస్తున్న నాయకులు


పూజలు చేస్తున్న మునిసిపల్ చైర్‌పర్సన్ లావణ్య

భువనగిరి టౌన్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణ వ్యాప్తంగా సుమారు 200 విగ్రహాలను ప్రతిష్టించారు. పోటీపోటీగా అలంకరించిన మండపాల్లో వివిధ ఆకృతుల గణనాథులను ప్రతిష్టించారు. నవరాత్రుల పాటు ఆధ్యాత్మిక, సాహిత్య, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రోజువారీగా ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు దేవరకొండ నర్సింహాచారి, బీజేపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ పట్టణ అధ్యక్షులు చందా మహేందర్‌గుప్త, గోమారి సుధాకర్‌రెడ్డి, బీసుకుంట్ల సత్యనారాయణ, బచ్చు శ్రీనివాస్‌గుప్తా, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోల శ్రీనివాస్‌గుప్త, తోట భానుప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పసుపునూరి మనోహర్‌తో పాటు పలువురు ప్రముఖులు తొలిపూజల్లో పాల్గొన్నారు. మునిసిపల్ మాజీ చైర్మన్లు పెంట నర్సింహ, బర్రె జహంగీర్, నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగెళ్లపల్లి రవికుమార్, పాశం భాస్కర్, వేముల అశోక్, కొలుపుల అమరేందర్, నక్కల చిరంజీవి యా దవ్, సోమయ్య, భువనగిరి శ్రీనివాస్, ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు.

ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

భువనగిరి క్రైం : గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని భువనగిరి రూరల్ సీఐ అర్జునయ్య సూచించారు. భువనగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం నిర్వహించిన శాంతి సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శబ్దకాలుష్యం జరగకుండా చూడాలని డీజే సౌండ్స్‌ను వాడకూడదని సూచించారు. మండపాల వద్ద రాత్రి వేళల్లో రోజుకొకరు కాపాలగా ఉండాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని కోరారు. మండల వ్యాప్తంగా 109 విగ్రహాలను ప్రతిష్టించినట్లు తెలిపారు. సమావేశంలో భువనగిరి ఎస్ఐ పి రాజశేఖర్, భువనగిరి డివిజన్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అబ్బగాని వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

తరగతి గదిలోనే దేశ భవిష్యత్

భువనగిరి రూరల్ : దేశ ఉజ్వల భవిష్యత్తు తరగతి గదిలోనే ఉందని, విద్యార్థులను అన్ని విధాలా ప్రోత్సహిస్తూ తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. చైతన్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని భువనగిరిలోని వైఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదిగి దేశ ప్రతిష్టతను పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, కళాశాల చైర్మన్ కె.శ్రీధర్‌గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ వై.కొండల్‌రెడ్డి,డైరెక్టర్లు కిష్టయ్య, శ్రావణ్‌కుమార్, యాట స్వామి, ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి ర్యాంకర్లు సాధించిన జి.మాధవి, ఎన్.సంధ్యారాణిలను ఈ సందర్భగా మెమోంటోలు అందించి సన్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

'ఆరుట్ల' దంపతులకు ఘన నివాళి

రాజాపేట : తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన ఆరుట్ల రామచంద్రారెడ్డికమలాదేవీ 32వ వర్ధంతిని ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరుట్ల చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఆరుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆరుట్ల సుశీలాదేవి, సర్పంచ్ ఊట్కూరి భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ కృష్ణ, నాయకులు ఉపేందర్, లక్ష్మణ్, వీరేశం పాల్గొన్నారు.

అమ్మానాన్న ఆశ్రమానికి చేరిన అనాథ

రాజాపేట : మండల కేంద్రంలో అనాథగా ఉన్న రాము అనే వ్యక్తిని పోలీసులు శనివారం చౌటుప్పల్‌లోని అమ్మానాన్న అనాథ ఆశ్రమంలో శనివారం చేర్పించారు. మండల కేంద్రంలో కొంతకాలంగా అనాథగా ఉంటున్న రాముకి గ్రామస్థులే కాలి తీర్చేవారు. ఐదేళ్లుగా ఇదేవిధంగా ఆయన కాలం గడుపుతున్నాడు. ఇటీవల స్థానిక నాయకులు అనాథను పోలీసుల దృష్టికి తీసుకపోవడంతో ఎస్ఐ బీసన్న చొరవ తీసుకుని చౌటుప్పల్‌లోని అమ్మనాన్న ఆశ్రమానికి తరలించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఊట్కూరి భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ కృష్ణ, నాయకులు వీరేశం, లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగుల భిక్షాటన

భువనగిరి రూరల్ : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెర్ప్ ఉద్యోగులు 11రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం కలెక్టరేట్ ఎదుట భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు డి.స్వప్న, కార్యదర్శి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ 12ఏళ్లుగా పని చేస్తున్న తమకు కనీస వేతనాల్లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తెలంగాణ సాధించుకున్నా తమకు న్యాయం జరగట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం రూ.18,500 చెల్లించడంతో పాటు హెచ్ఆర్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగుల సమ్మె ప్రతినిధులు భాగ్యలక్ష్మి, శ్రీలత, సురేష్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

భువనగిరి రూరల్ : విద్యారంగానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేణు కోరారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సంఘః జిల్లా సమితి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అమలు చేయాలన్నారు.

వివక్షకు గురవుతున్న అణగారిన వర్గాలు

భువనగిరి టౌన్ : సమాజంలో 93శాతంగా ఉన్న అణగారిన వర్గాలు పాలకుల వివక్షకు గురవుతున్నాయని టీ-మాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య అన్నారు. శనివారం భువనగిరిలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వాగ్దానాలన్ని ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ఈ నెల 29న భువనగిరిలో జరిగే టీ-మాస్ ఆవిర్భవ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు నాగపురం నర్సింహ్మా, కుతాడి సురేశ్, ఎనబోయిన సత్యనారాయణ, పిశిక సంతోష్, ఎండీ.ఇంతియాజ్, భట్టుపల్లి అనురాధ, దయ్యాల నర్సింహ్మా, మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి


బొల్లేపల్లి కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి రూరల్ : రైతులకు సాగు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో కాల్వ ను పరిశీలించారు. బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రా మంలోని బీబీసాహెబ్ చెరువు నుంచి భువనగిరి మండలంలోని బొల్లేపల్లి చెరువు వరకు ఏర్పాటు చేస్తున్న బొల్లేపల్లి కాల్వ పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగు నీరందించాలని ఐబీ డీఈ రవీందర్‌ను ఆదేశించారు. నీటి వృథాను అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోద శ్రీనివాస్‌గౌడ్, ఐబీఏఈ కొలను ప్రవీణ్‌రెడ్డి, రైతులు ముక్కిడి బాలయ్య, మల్లేశం, రఘు, ఫకీర్ హైమత్, శంకరయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు టీఆర్ఎస్ కేవీ జిల్లా సమావేశం

భువనగిరి టౌన్ : టీఆర్ఎస్‌కెవీ జిల్లా సమావేశాన్ని భువనగిరిలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మందుల వెంకటయ్య, కంచెనపల్లి నర్సింగ్‌రావు తెలిపారు. శనివారం భువనగిరిలో జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు.

ఆలయ పునరుద్ధరణకు సమిష్టిగా కృషి చేద్దాం : ఎన్ఆర్ఐ


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఆర్ఐ సోలిపురం శ్రీకాంత్‌రెడ్డి

భువనగిరి రూరల్ : జీర్ణావస్థలో ఉన్న ఆలయాలను పునరుద్ధరణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎన్ఆర్ఐ సోలిపురం శ్రీకాంత్‌రెడ్డి కోరారు. మండలంలోని నమాత్‌పల్లిలో గల పూర్ణగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని శనివారం ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలంలోని నమాత్‌పల్లి, నాగిరెడ్డిపల్లి, నందనం, ఎర్రంబెల్లి గ్రామ పెద్దలతో సమావేశమై ఎంతో చరిత్ర గల లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని రూ.75లక్షల వ్యయంతో పునరుద్ధరణ చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, కె.లక్ష్మమ్మ, గొర్ల రాములు, టీజీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణగౌడ్, చింత బాలయ్య, నాగారం అంజయ్య, మొలుగు లక్ష్మయ్య, ఎల్లంల బాలమల్లేష్, విజయ్‌కుమార్‌రెడ్డి, బత్తిని రాములు పాల్గొన్నారు.

బీపీ మండల్‌కు ఘన నివాళి

భువనగిరి టౌన్ : దేశ సామాజిక రిజర్వేషన్ వ్యవస్థలో పెను మార్పులకు కీలకమైన బీపీ మండల్ 99వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నర్సింహ స్వామి మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి మండల్ చేసిన కృషి చారిత్రాత్మకమన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి అచ్చయ్య, గుమ్మల నారాయణ, గోపరాజు వెంకటేశ్, జక్కం శివకుమార్, ఉమెంతుల మోహన్, ముచ్చాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 28-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ
ఇండేన్ ఆగస్టు25 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 16, సొరకాయ14, టమాట42, చిక్కుడు36, క్యాప్సికం26, గోకరకాయ22, మిర్చి (లావు)30, మిర్చి (సన్న) 24, క్యారెట్38, క్యాబేజీ10, బిన్నీస్34, బెండకాయ20, దొండకాయ22, పొట్లకాయ16, చామగడ్డ28, కాకరకాయ22, బీరకాయ20, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ35, కీర18, ఉల్లిపొరక14, వంకాయ24.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి

ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమ్‌నంద



భువనగిరి ఏరియా ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణులు(ఫైల్)

ఆర్భాటం ఘనం

సదుపాయాలు స్వల్పం

● జిల్లా కేంద్ర ఆస్పత్రికి పెరిగిన రోగుల సంఖ్య

ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యంపై ప్రజలకు విశ్వాసం కల్పించడానికి పెద్దఎత్తున ప్రచారం చేస్తున్న సర్కార్.. సదుపాయాల కల్పనపై దృష్టి సారించట్లేదు. రోగుల తాకిడికి తగినంతగా స్థలాభావం, బెడ్లు, సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. జిల్లా కేంద్రంలోని ఒకే ఒక ఏరియా ఆస్పత్రి జిల్లాలోని దాదాపు సగం మండలాలకు వైద్య సేవలందిస్తోంది. వంద పడకల ఈ ఏరియా ఆస్పత్రికి జిల్లాల పునర్విభజన తర్వాత జిల్లా ఆస్పత్రి స్థాయి హోదా కల్పించారు తప్ప.. అందుకు తగిన పడకలు, వైద్య సిబ్బందిని పెంచలేదు.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసూతులు పెంచేందుకు ఇటీవల కాలంలో ప్రభుత్వం విస్తృత ప్రచారం నిర్వహించింది. దీంతో జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రికి రోగుల తాకిడి పెరిగింది. కేసీఆర్ కిట్స్ పథకం ప్రవేశపెట్టక ముందు ఈ ఆస్పత్రిలో నెలకు 92ప్రసూతులు జరపాలనేది లక్ష్యం. అయితే ప్రస్తుతం నెలకు 250 వరకు ప్రసూతులు జరుగుతున్నాయని వైద్యాధికారులు అంటున్నాయి.. జూన్ మాసంలో 187 ప్రసూతీలు జరగ్గా.. జూలై 215, ఆగస్టు 26వ తేదీ వరకు 240 ప్రసూతులు జరిగాయి. అయితే ఆగస్టు 31వ తేదీ వరకు 250కి అధిగమిస్తామని ఆస్పత్రి వర్గాలు అంటున్నాయి. అదేవిధంగా ఇతర ఆరోగ్య సమస్యల చికిత్సలకు ఇన్‌పేషంట్, అవుట్ పేషంట్ సేవలందిస్తుంటారు. అయితే గతంలో రోజుకు 250వరకు వచ్చే అవుట్ పేషంట్లు.. ప్రస్తుతం రోజుకు 500 దాటుతున్నారు. మంగళ, శుక్రవారాలు గర్భిణులకు ప్రత్యేకంగా అవుట్ పేషంట్ వైద్య సేవలందిస్తున్నారు..

కేసీఆర్ కిట్స్‌తో మూడింతల ప్రసూతులు...



ప్రభుత్వ ఆస్పత్రులపై రోజురోజుకు ప్రజలకు నమ్మకం పెరుగుతోంది. జనరల్ వైద్యంతో పాటు ప్రసూతులకు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ముఖ్యంగా భువనగిరి ఏరియా ఆసుపత్రిలో నెలకు 92 డెలివరీ కేసులు చేయాలనే లక్ష్యానికి అధిగమించి ఆగస్టులో 250 దాటనున్నాయి.. అయితే రోగుల సంఖ్య పెరుగుతుండటంతో ఆసుపత్రిలో స్థలం సరిపోవడం లేదు.సమస్యను గుర్తించిన కలెక్టర్ రూ.65లక్షల నిధులతో అదనపు వార్డును మంజూరీ చేశారు. ఆసుపత్రులో వైద్యులు, సిబ్బందిఖాళీలు ఉన్నా వచ్చిన రోగులకు మెరుగైన సేవలుఅందించడానికి కృషి చేస్తున్నాము.

- డాక్టర్ కోట్యానాయక్, డీసీహెచ్‌వో, యాదాద్రి భువనగిరి జిల్లా

స్థలాభావం.. పడకలు లేక పాట్లు

జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రికి రోజు రోజుకూ రోగుల తాకిడి పేరుగుతోంది. దీంతో వైద్య సేవలందించడానికి స్థలాభావం పెద్ద సమస్యగా మారుతోంది. వంద పడకల ఆసుపత్రిలో 40పడకలు మెటర్నటీ, మిగతా 60 పడకలు జనరల్ వైద్య సేవల రోగులకు కేటాయిస్తారు.అయితే ఇటీవల కాలంలో జనరల్ వైద్యానికి వచ్చే ఇన్‌పేషంట్ రోగులు రెట్టింపు సంఖ్యలో వస్తున్నారు. ఇక మెటర్నటీ వార్డులకు మూడింతల తాకిడి పెరిగింది. దీంతో రోగులు, వారి వెంట వచ్చే సహాయకులకు స్థలాభావం పెద్ద సమస్యగా మారింది. మెటర్నటీ వార్డులో అదనపు పడకలు ఏర్పాటు చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఓపీ వైద్యానికి వచ్చే రోగులకు కనీసం నిరీక్షించడానికి వెయింటింగ్ హాల్ లేక.. వైద్యుల కన్సెల్టింగ్ గదుల ముందే గంటల తరబడి నిలబడాల్సిన పరిస్థితి. కనీసం రోగులు, వారి వెంట వచ్చిన సహాయకులు కూర్చోవడానికి కుర్చీలు సైతం లేక అవస్థలు పడుతున్నారు. గర్భిణుల ఓపీ పరీక్షల ప్రత్యేక దినాల్లో ఆస్పత్రి కారిడార్ కిక్కిరిసిపోతోంది.

అదనపు మెటర్నటీ వార్డుకు రూ.64లక్షల నిధులు...

భువనగిరి ఏరియా ఆస్పత్రి రోగుల తాకిడికి అనుగుణంగా సదుపాయాల కల్పనకు కలెక్టర్ అనితారామచంద్రన్ స్పందించారు. ముఖ్యంగా ఆస్పత్రిలో ప్రసూతుల సంఖ్య పెరుగుతుండటంతో అందుకు అనుగుణంగా పడకలు అందుబాటులో లేక పోవడంతో కలెక్టర్ నిధుల నుంచి రూ.65 లక్షలు మంజూరీ చేశారు. అదనంగా 30 పడకల ఏర్పాటుకు ప్రత్యేక భవన నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. అయితే ఈ భవన నిర్మాణంతో మెటర్నటీ వార్డు సమస్య కొంత మేర పరిష్కారం కానుంది.

వేధిస్తున్న సిబ్బంది కొరత..

భువనగిరి ఏరియా ఆస్పత్రిలో వైద్య సిబ్బంది కొరత రోగుల సేవలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. నెలకు వంద డెలివరీ జరిగే ప్రభుత్వ ఆస్పత్రిలో 30మంది వైద్య సిబ్బందిని నియమించాలి. కానీ భువనగిరి ఏరియా ఆస్పత్రిలో నెలకు 250 వరకు డెలివరీలు నిర్వహిస్తున్నప్పటికీ.. అదే 30మంది వైద్య పోస్టులు తప్ప అదనంగా మంజూరీ చేయలేదు. జిల్లాస్థాయి ఆసుపత్రిగా స్థాయిని పెంచిన వైద్య విధాన పరిషత్ ఆ దిశగా పోస్టుల మంజూరు చేయక చాలీచాలని వైద్య సిబ్బంది రోగులకు సేవలందించడం అదనపు భారంగా మారుతోందని ఆసుపత్రి వర్గాలు అంటున్నాయి. ఆసుపత్రిలో ఆరుగురు స్టాఫ్ నర్సులు పనిచేయాల్సి ఉండగా.. ఆరుగురికి ఆరుగురు డిప్యూటేషన్‌పై ఇతర ఆస్పత్రుల్లోనే పని చేస్తున్నారు. నలుగురు గైనకాలజిస్టులు, ముగ్గురు అనస్తీయా వైద్యులు విధులు నిర్వహిస్తున్నప్పటికీ.. ఐదుగురు సివిల్ సర్జన్లకు గాను ఇద్దరే పనిచేస్తున్నారు. మరో మూడు పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. వీరిలో ఒక పోస్టు చిన్నపిల్లల వైద్య నిపుణులు పిడియాట్రిక్‌కాగా మరో ఇద్దరు జనరల్ సర్జన్లు ఉన్నారు. జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి పెరుగుతున్న రోగుల తాకిడి అనుగుణంగా మెరుగైన వైద్యం అందించాడానికి ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచి వైద్య సిబ్బందిని నియమించాలి. అంతకు ముందు కనీసం ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీతో పాటు డిప్యూటేషన్లను రద్దు చేసి.. ఆసుపత్రిలోనే విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.



బట్టుగూడెం- పెద్దరావులపల్లి లోలెవల్ బ్రిడ్జిపై మూసీ ఉధృతి

జిల్లాలో మోస్తారు వర్షాలు

● పొంగిపొర్లిన మూసీ.. రాకపోకలకు అంతరాయం

యాదాద్రి, ఆంధ్రజ్యోతి/ బీబీనగర్ : జిల్లాలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం వేకువజాము వరకు ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. దీంతో రహదారులు చిత్తడిచిత్తడిగామారాయి. శుక్రవారం రాత్రి వినాయక మండపాల వద్ద పూజలకు వర్షం కొంతమేర అటంకంగా మారింది. జిల్లాలోని పోచంపల్లిలో 35.6 మి.మీ, బీబీనగర్‌లో 31.6మి.మీ. భువనగిరిలో 27 మి.మీ, రామన్నపేటలో 24 మి.మీ, వలిగొండలో 22 మి.మీ వర్షపాతం నమోదైంది. మిగతా బొమ్మల రామారంలో 12.4, మి.మీ, నారాయణపూర్‌లో 12.2 మి.మీ. యాదగిరిగుట్టలో 3.4 మి.మీ, తుర్కపల్లిలో 2.4 మి.మీ నమోదైనట్టు అధికారులు తెలిపారు. జిల్లాలోని మిగతా ప్రాంతాల్లో చిరుజల్లులతో కూడిన ముసురు కమ్ముకుంది. హైదరాబాద్ నగరంలో కురిసిన భారీవర్షాల కారణంగా జిల్లాలోని పరివాహకంలో మూసీ పొంగిపొర్లింది. దీంతో జిల్లాలోని మక్త అనంతారం- పిల్లాయపల్లి, బట్టుగూడెం- పెద్దరావులపల్లి లోలెవల్ బ్రిడ్జిలపై వరద ఉధృతి కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మూసీ ప్రవాహం ఉధృతంగా ఉండటంతో రెండు మార్గాల్లో రాకపోకలకు ఇబ్బందయింది.

జూన్2లోగా సంపూర్ణ ఓడీఎఫ్ జిల్లాగా తీర్చిదిద్దాలి

● ప్రణాళిక కార్యాచరణతో ముందుకుసాగాలి ● అవగాహన సదస్సులో కలెక్టర్ అనితా రామచంద్రన్



సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

ఆంధ్రజ్యోతి- యాదాద్రి : బహిరంగ మలవిసర్జన ర హిత జిల్లాగా జిల్లాను జూన్2వ తేదీ వరకు తీర్చిదిద్దాలని, అందుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ అనితా రామచంద్రన్ కోరారు. శనివారం ఆమె స్థానిక వెన్నె ల కళాశాలలో ఐకేపీ, ఈజీఎస్, జిల్లా పంచాయతీ క్షేత్రస్థా యి అధికారులు, సిబ్బందితో స్వచ్ఛభారత్ గ్రామీణ పారిశు ధ్య కార్యక్రమంపై ఒకరోజు అవగాహన సదస్సును ప్రా రంభించి మాట్లాడారు. సంపూర్ణ ఓడీఎఫ్ జిల్లాగా ప్రకటించడంలో ఎటువంటి రాజీపడే ప్రసక్తి లేదన్నారు. రాష్ట్రంలో ఇ ప్పటికే ఏడు జిల్లాలు బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాలు గా మారాయని, వరంగల్‌కూడ త్వరలో ప్రకటించనుందన్నారు. కార్యక్రమంలో జేసీ రవినాయక్, డీఆర్‌డీవో వెంకట్రావ్, గ్రామీ ణ తాగునీరు, వసంత పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు సద్వినియోగం చేసుకోవాలి

పేద, బడుగు వర్గాల విద్యార్థులు ప్రభుత్వ ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ విద్యార్జనతో ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి కలెక్టర్ అనితా రామచంద్రన్ కోరారు. గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆమె స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్, గురుకుల, కేజీవీబీ, ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులతో ప్రీ- మెట్రిక్ స్కారల్‌షిప్పులు ఈ-పాస్ దరఖాస్తు విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పేద వర్గాల విద్యార్థులకు ఉప కారవేతనాలు ఎంతో అవసరమని, వారిని ప్రధానోపాధ్యాయులు చైతన్యపరిచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయించాలని ఆదేశించారు. విద్యార్థులపై పదో తరగతిలోనే వత్తిడి పెట్టకుండా ప్రాథమిక తరగతుల నుంచి నాణ్యమైన విద్యనందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం మెరుగుపడాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ట్రాన్స్‌పోర్ట్ సమస్య కమిషనర్ స్థాయిలో పరిష్కారం జరుగుతుందని, పాఠశాల పాయింట్‌కు రవాణా జరుగుతందన్నారు. విద్యార్థులకు సన్న బియ్యం అందించే విషయంలో ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం ఇవ్వవద్దన్నారు. వంట గదుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మిషన్ భగీరథను పూర్తి చేయడం ద్వారా 90శాతం పాఠశాలలకు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. 20మంది విద్యార్థులు ఉన్నా.. 2వేల మంది విద్యార్థులు ఉన్నా.. మధ్యాహ్న భోజనం నాణ్యతలో తేడాలు వస్తే సహించేంది లేదన్నారు. ప్రధానోపాధ్యాయులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా గిరిజన అధికారి మంగ్యా నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మినీ లోకం





ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలిస్తున్న జిట్టా

నిమ్స్ సీసీఎంబీ కోసం భూకంపం సృష్టిస్తాం : జిట్టా

బీబీనగర్ : బీబీనగర్‌లో సీసీఎంబీ ఏర్పాటు, నిమ్స్ లో పూర్తి స్థాయి వైద్య సేవలు ప్రారంభించేందుకు అకోబర్ 8న మహా ధర్నాతో భూకంపం సృష్టిస్తామని యువ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీబీనగర్ మండలం రంగాపురంలో సీసీఎంబీ జాతీయ పరిశోధన సంస్థ ఏర్పాటు ప్రతిపాదిత స్థలాన్ని శనివారం ఆయన తన అనుచరులతో కలిసి పరిశీలించారు. అనంతరం జిట్టా మీడియాతో మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన నిమ్స్, సీసీఎంబీ మెడికల్ యూనివర్సిటీల ఏర్పాటుకు గత ప్రభుత్వ హయాంలో భువనగిరి నియోజకవర్గంలోని బీబీనగర్ మండలంలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించిందని పేర్కొన్నారు. అయితే ఈ సంస్థలను నెలకొల్పేందుకు అవసరమైన భూ సేకరణ, నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వాల నుంచి ప్రస్తుతం వరకు నిమ్స్‌కు నిధులు ఇవ్వకుండా ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల ప్రయోజనాలను కాపాడుతున్నదని ఆరోపించారు. ఆయన వెంట యువ తెలంగాణ మండల కన్వీనర్ చింతల లక్ష్మీనారాయణ, నాయకులు కడెం సాయిలు, శివగల్ల అశోక్, సోమారం శంకర్, సామల ప్రవీణ్ రెడ్డి, చెరుకు భాస్కర్, బాబు, మద్దూరి జంగయ్య, మధు ఉన్నారు.

మదర్ థెరిస్సా సేవలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

ఆలేరు : సంఘ సంస్కర్త, సామాజిక సేవకురాలు మదర్ థెరిస్సా సమాజానికి అందించిన సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేపట్టాలని పలు స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు ఎండీ.కుర్షిద్ పాష, పులిపలుపుల మహేష్, ఎర్ర ప్రశాంత్ కోరారు. ప్రేమసేవాసదనం, రాఘవా స్వచ్ఛంద సంస్థ మెగా సుభాష్ యూత్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో నిర్వహించిన మదర్ థెరిస్సా 87వ జయంతి కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సభ్యులు చొప్పదండి పూర్ణచందర్, సిద్దులు, లింగం, నరేశ్, రాజు, శ్రీనివాస్, చందర్, భాస్కర్ పాల్గొన్నారు.

జిల్లాలో డేరా బాబా పాగా


డేరా బాబా ఆశ్రమంలోని ఇల్లు

● **జాతీయ రహదారిపై రూ.30కోట్లు విలువ చేసే 55 ఎకరాల భూమి**

చిట్యాల: దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన డేర సచ్చా సౌధ నీడలు తెలంగాణకూ విస్తరించాయి. పంజాబ్, హరియానాలో ఆధ్యాత్మిక గురువుగా పేరొందిన గుర్మీత్ రాంరహీం సింగ్ బాబా ఆస్తులు రాష్ట్రంలోనూ వెలుగు చూశాయి. లైంగిక వేధింపుల కేసులో సీబీఐ కోర్టు దోషీగా నిర్ధారించిన వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు డేరా సచ్చా సౌధ అధినేత గుర్మీత్ రాంరహీం సింగ్ బాబా హైదరాబాద్‌కు సమీపంలో 65వ నెంబర్ జాతీయరహదారిపై ఉన్న నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడులో సుమారు 55 ఎకరాల భూమి డేర సచ్చా సౌధ పేరుమీద కొనుగోలు చేశారు. ఈ భూమిని 2008 నుంచి 2015 వరకు పలుమార్లు కొనుగోలు చేయగా, ట్రస్టు పేరున రిజిస్ట్రేషన్ చేయించారు. ట్రస్టు భూమి ఎగ్జిక్యూటివ్ మెంబర్ పురుషోత్తం లాల్, కిషన్ సేవాధారతో పాటు మరికొందరి పేరు మీద రిజిస్ట్రరై ఉంది. భూమిని చుట్టూ ప్రహరీ కూడా కట్టారు. అందులో మూడు గదులతో రేకుల ఇళ్లు నిర్మించారు. ప్రస్తుతం ఈ భూమి విలువ సుమారు రూ.30కోట్ల వరకు ఉంటుంది. సేవా కార్యక్రమాలు చేపట్టడానికే ఆశ్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు చెబుతున్నారు. ఈ భూమిని కొనుగోలుచేసిన సమయంలో గానీ, నిర్మాణ సమయంలో గానీ స్వచ్ఛా సౌధ అధినేత రాంరహీం బాబా ఇంత వరకు ఈ ఆశ్రమానికి వచ్చిన దాఖాలు లేవు. హరియానా నుంచి అప్పడప్పుడు బాబా అనుచరులు ఇక్కడికి వచ్చిపోతుంటారు. ఆశ్రమం కోసం కొనుగోలుచేసిన ఈ భూమి చుట్టూ నిర్మించిన ఎత్తయిన ప్రహరీ, రెండు గదుల ఇళ్ల తప్పా ఎలాంటి నిర్మాణాలు ఇక్కడ చేపట్టలేదు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఈ భూమిలో భవిష్యత్తులో డేరా సచ్చాసౌధా కార్యకలాపాలు కొనసాగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. లైంగిక వేధింపుల కేసులో సీబీఐ కోర్టు డేరా బాబాను దోషిగా నిర్ధారించాక ఒకొక్కటిగా ఆయన కార్యకలాపాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటి వరకు పంజాబ్, హరియానాలకే పరిమితమైన ఆయన కార్యకలాపాలు, ఆస్తులు తెలంగాణలో సైతం వెలుగు చూడడం చూస్తుంటే రాష్ట్రంలో విస్తరించేందుకు ప్రణాళికలు



రూపొందించినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఆశ్రమం కోసం కొనుగోలు చేసిన భూమిలో 18 ఎకరాల అసైన్డ్ కూడా ఉందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు ఆశ్రమ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. అంతేగాక ప్రహరీ కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని తెలిసింది. కాల్వ నీరు పోకుండా అడ్డంగా ప్రహరీ నిర్మించడంతో పంట పొలాలు మునిగిపోతున్నాయని స్థానిక రైతులు వాపోతున్నారు. సేవా కార్యక్రమాల కోసమే ఆశ్రమం ఏర్పాటు చేశామని చెబుతున్న నిర్వాహకులు పంచాయతీకి బోరు అద్దెకు ఇచ్చి నెలకు రూ.5వేలు తీసుకోవడం కొసమెరుపు.


కాల్వకు అడ్డంగా నిర్మించిన ఆశ్రమం ప్రహరీ

● ఉచితంగా సినిమా

చౌటుప్పల్ రూరల్: డేరా బాబా స్వీయ దర్శక నిర్మాణంలో నటించిన ఎంఎస్‌జీ-2 సినిమా చౌటుప్పల్‌లో సంవత్సరం క్రితం ప్రదర్శించారు. ఎంఎస్‌జీ-1, 2 పేరుతో ఈ సినిమా స్థానిక శ్రీనివాస థియేటర్‌లో 20 రోజులు, అంజిరెడ్డి థియేటర్‌లో 15 రోజులు ప్రదర్శించారు. ఉచితంగానే ఈ సినిమాను ప్రదర్శించారు. ఆటోలో ఈ సినిమా ప్రచారం భారీగా చేశారు. చౌటుప్పల్ మండలంతోపాటు వివిధ మండలాలు, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అంతేగాక గ్రామాల్లో ఉచితంగా టికెట్లు కూడా అందజేశారు. వేలాది మంది ఈ సినిమాను తిలకించారు. పూర్తిగా ఆధ్యాత్మిక భావాలతో ఉన్న సినిమాలో డేరా బాబా దేవుడిగా నటించారు. మహిమ గల దేవుడిగా ఆపదలో ఎవరున్నా తనను స్మరిస్తే సమస్యలు తీరుతాయని సినిమాలో చూపించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను కలిగి ఈ ఉండాలనేది సినిమా ఉద్దేశం. లక్షల రూపాయాల వ్యయంతో సినిమాను ఉచితంగా ప్రదర్శిచడంపై స్థానిక ప్రజలు ఆశ్చర్యపోయారు. కాగా, డేరా బాబా భక్తులు కూడా చౌటుప్పల్‌లో చాలా మంది ఉన్నారు.



● మా బాబా మంచోడు



మా బాబా మంచోడని, కేసు నుంచి ఆయన బయట పడతారని ఆశ్రమాన్ని చూస్తున్న శ్యాంలాల్ తెలిపారు. అసైన్డ్ భూమి అని తెలియక కొనుగోలు చేశాం. క్రమబద్ధీకరణకు దరఖాస్తు కూడా చేసుకున్నాం.

శ్యాంలాల్, ఆశ్రమ నిర్వాహకుడు

విద్యార్థులకు సైబర్ పాఠాలు

● **వచ్చే ఏడాది నుంచి 9, 10 తరగతుల వారికి**

● **పెడదోవపట్టకుండా ముందస్తు చర్యలు**

● **సైబర్ పీస్ ఫౌండేషన్‌తో ప్రభుత్వం చర్చలు**

● **నేరాలు అరికట్టడమే లక్ష్యం**

(కలెక్టరేట్, సూర్యాపేట)

ప్రస్తుత సమాజంలో ఆధుకనిక సాంకేతిక పరిజ్ఞానం పరుగులు పెడుతోంది. ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఎంత ఉపయోగముందో అదే స్థాయిలో ప్రమాదం కూడా ఉంది. ఇటీవల చాలా మంది సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. అదే విధంగా సైబర్ దాడులూ అధికమయ్యాయి. వాటితో పాటు సోషల్ మీడియాలో సైతం లేనిపోని విషయాలు పోస్టింగ్‌లు పెడుతున్నారు. దీంతో పలు సందర్భాల్లో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాక బ్లూవేల్ లాంటి ఆటలు ఆడుతూ విద్యార్థులు ఆత్మహత్యలకూ పాల్పడుతున్నారు. వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా ప్రభుత్వం వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోని 9, 10వ తరగతి విద్యార్థులకు సైబర్ రక్షణపై పాఠాలు ప్రవేశపెట్టనుంది. అందుకోసం ఇప్పటికే సైబర్ పీస్ అనే ఫౌండేషన్‌తో చర్చలు నిర్వహించింది.

సైబర్ తరగతులు

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి సైబర్ రక్షణపై పాఠాలు బోధించనున్నారు. ఈ పాఠ్యాంశంలో సైబర్ శుభ్రత, ఆన్‌లైన్ రక్షణ, సోషల్ మీడియాలో ఏం చేయాలి, ఏం చేయకూడదు లాంటి విషయాలు బోధిస్తారు. అందుకోసం ముందుగా ఉపాధ్యాయులకు సైబర్ రక్షణపై శిక్షణ ఇచ్చి తర్వాత విద్యార్థులకు బోధించాలని రాష్ట్ర ఐటీశాఖ భావిస్తోంది.

భవిష్యత్‌కు ఎంతో ప్రయోజనం

విద్యార్థుల భవిష్యత్‌కు సైబర్ రక్షణ పాఠాలు ఉపయోగపడనున్నాయి. ప్రధానంగా విద్యార్థులు అభివృద్ధి చెందాలన్నా, చెడు మార్గాల దారి పట్టాలన్నా ఇంటర్ దశ ఎంతో కీలకం. 9, 10వ తరగతులు పూర్తి కాగానే విద్యార్థులు ఇంటర్ విద్య అభ్యసిస్తుంటారు. ఈ దశలో వారికి కొంతమేర సమాజం పట్ల అవగాహన కలుగుతుంది. దీంతో ఇంటర్ దశ విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి కీలకం. ఈ నేపథ్యంలో విద్యార్థులు చెడు మార్గాలకు వెళ్లకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇటీవల విద్యార్థులు ఇంటర్‌నెట్ ద్వారా సమాజంలో జరుగుతున్న మంచి, చెడును గమనిస్తున్నారు. ప్రతి విద్యార్థి అండ్రాయిడ్ ఫోన్ ఆపరేట్ చేయగలుగుతున్నారు. అంతేగాక ఆన్‌లైన్‌లో అనేక విషయాలు గమనిస్తున్నారు. కొందరు పలు చెడు వ్యసనాలకూ అలవాటు పడుతున్నారు. అందుకోసం విద్యార్థులకు ముందుగానే సైబర్ రక్షణపై అవగాహన కల్పిస్తే చెడు మార్గాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

పేట జిల్లాలో 223 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు

సూర్యాపేట జిల్లాలో 223 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు



ఉన్నాయి. అందులో వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులకు సైబర్ రక్షణపై పాఠాలు బోధించనున్నారు. 9, 10వ తరగతి విద్యార్థులకు మాత్రమే సైబర్ రక్షణపై పాఠ్యాంశాలు బోధించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది. దీంతో జిల్లాలో సుమారు 20వేల మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. ముందుగా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్న ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చిన అనంతరం విద్యార్థులకు పాఠాలు బోధించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.10 (అడుగులు)
(115.46 టీఎంసీలు)

నీటి విడుదల

ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 529 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 750 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం : 782.40 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 638.9 అడుగులు
ఇన్‌ఫ్లో : 540 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 250 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.71 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 21 అడుగులుగా నమోదైంది.

పరిశుభ్రతే స్వచ్ఛ పక్వాడా...

లక్ష్యం



● పక్షం రోజుల పాటు పాఠశాలల్లో కార్యక్రమం
● విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ల భాగస్వామ్యం
● కేంద్రం నిర్ణయాన్ని అమలు చేయనున్న ప్రభుత్వం

(కోదాడ)

భావితరాల భవిష్యత్, పరిసరాల సమతుల్యతే లక్ష్యం గా కేంద్రం స్వచ్ఛభారత్‌తో ముందుకెళ్తోంది. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వాడవాడలా పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, మరుగుదొడ్ల వాడ కంపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ పక్వాడా (పరిసరాల పరిశుభ్రత) పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. పథకం అమలుకు సెప్టెంబర్ 1నుంచి 15వరకు దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ప్రణాళిక సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పరిసరాల శుభ్రతే ప్రధాన ధ్యేయంగా ఇప్పటికే విద్యాశాఖకు ఆదేశాలు జారీచేసింది. స్వచ్ఛ పక్వాడా అమలుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యాధికారులకు ఉత్తర్వులు జారీచేసి, 15రోజులపాటు జరిగే కార్యాచరణను అధికారులకు అందజేసింది. ఇదిలాఉంటే 15రోజులపాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలల భాగస్వామ్యంతో జరిగే పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో కార్యదక్షతతో పనిచేసే వారిని గుర్తించి రాష్ట్ర ఉన్నతాధికారులు అవార్డులు అందజేయనున్నట్లు విద్యాధికారులు పేర్కొంటున్నారు. సెప్టెంబర్1నుంచి 15వరకు విద్యార్థులు, ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసీ ఛైర్మన్లు కేంద్ర ప్రభుత్వ పథక అమలుకు సిద్ధమయ్యారు. కేంద్రం ప్రవేశపెడుతున్న ఈ పథకంపై విద్యానిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 4,234 పాఠశాలలు

ఉమ్మడి జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 4,234 ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో సుమారు 5,18,183మంది విద్యార్థులు విద్యభ్యాసం చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యే విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై క్విజ్ పోటీలు, వ్యాచరచన పోటీలతోపాటు ఉదయంవేళ నిర్వహించే అసెంబ్లీలో ఉపన్యాసం చేసేందుకు వీలు కల్పించే పథకానికి ఉపాధ్యాయులు సిద్ధం చేసినట్లు సమాచారం.

పథకం అమలు తీరు ఇలా...

సెప్టెంబర్ 1న స్వచ్ఛ పక్వాడాను పటిష్టంగా అమలు చేస్తామంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ కార్యక్రమం. 2న స్వచ్ఛతపై అవగాహన సదస్సులు పాఠశాలలో నిర్వహించడం. సదస్సులో ఎస్ఎంసీ ఛైర్మన్లతోపాటు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయటం. అంతేగాక పరిశుభ్రత పాటిండటంవల్ల చేకూరే ప్రయోజనాలపై అవగాహన కల్పించడం. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఎస్ఎంసీ ఛైర్మన్లు నేర్చుకున్న అంశాలను తమ ఇళ్ల పక్కన ఉన్నవారికి వివరిస్తూ పరిసరాల పరిశుభ్రతపై చైతన్య పర్చటం. 3న పాఠశాల పరిసరాలలో, సమీప ప్రాంతాల్లో పరిశుభ్రత తీరుతెన్నులను ఉపాధ్యాయులు, విద్యార్థులు పరిశీలించి పరిసరవాసులతో మాట్లాడి పర్యావరణ పరిరక్షణ ఫలితాలు వివరించడం. 4,5,6న సెలవు దినాలు. 7న భోజనం చేయటానికి ముందు చేతులు శుభ్రపర్చు కోవటంవల్ల కలిగే ప్రయోజనాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరిస్తారు. ఆయా అంశాలను విద్యార్థులు తల్లిదండ్రులకు, పరిసరవాసులకు వివరించి అంటురోగాల నుంచి బయటపడేందుకు కృషి చేయటం. 8న వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ, తీసు కోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పిస్తారు. 9న మరుగుదొడ్ల వాడకంపై ప్రజలకు అవగా హన కల్పిస్తూ, మలమూత్ర విసర్జన అనంతరం కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోవడం వల్ల అంటువ్యాధులు దరిచేరవని ప్రజలకు చైతన్యపర్చడం. 10న విద్యార్థులు 'ఆరుబయట మలమూత్ర విసర్జన వద్దు'లాంటి నినాదాలు ఇస్తూ వాడవాడలా ర్యాలీలు నిర్వహిస్తూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజల ను చైతన్యవంతం చేయటం. 11న విద్యార్థులు స్వచ్ఛ ప్రాధాన్యతను తెలుపుతూ సర్పంచ్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులకు లేఖలు రాయటం. కేంద్రంలోని ఎంహెచ్ఆర్‌డీకి తాము చేసిన పని వివరాలను పంపుతూ లేఖలు రాయటం. 12న రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు జిల్లా, మండల, ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు స్వచ్ఛ పక్వాడాను అమలు చేసిన తీరును పరిశీలించడం. అనంతరం 19న ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతకు చేపట్టిన కార్యక్రమాలు, అవగాహన సదస్సులను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ ప్రభు త్వానికి నివేదించడం. ఇలా విద్యార్థుల భాగస్వామ్యంతో పరిసరాల పరిశుభ్రతకు స్వచ్ఛత్ పక్‌వాడా పథకం అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికను సిద్ధం చేశాయి.

పటిష్టంగా అమలు చేసిన వారికి బహుమతి

స్వచ్ఛ పక్వాడాలో 15రోజుల పాటు భాగస్వామ్యమై పరిసరాల పరిశుభ్రతకు విశేషంగా కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలలను స్వచ్ఛత్ పక్‌వాడా పథకానికి ఎంపిక చేయనున్నట్లు సమాచారం. నగదు పారితోషికం తోపాటు ప్రశం సాపత్రం అందజేయనున్నట్లు విద్యాధికారులు పేర్కొంటున్నారు.

గ్రామీణ యువతకు నైపుణ్యావృద్ధి శిక్షణ

● పంచాయతీకి వంద 100 ఎంపిక ● ఉపాధి, ఉద్యోగాల కల్పన దిశగా కార్యాచరణ ● జిల్లాలో 33వేల మంది యువతకు ప్రయోజనం

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

గ్రామీణ యువతలో నైపుణ్యాన్ని అభివృద్ధిచేసి, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణను అమలు చేయనున్నాయి. యువతకు ఆసక్తి, నైపుణ్యం ఉన్నరంగాల్లో శిక్షణ ఇచ్చి.. వారికి ఉపాధి, ఉద్యోగాలు కల్పించడానికి గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాల్లో పెద్దఎత్తున ఉద్యోగమేళాలు నిర్వహించాలని నిర్ణయించాయి. ఇందుకు కేంద్ర ప్రభుత్వం నిధులను, మౌలిక వసతులను కల్పించడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న దీనదయాల్ కౌశల్యయోజన, జాతీయబ్యాంకుల ఆధ్వర్యంలోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలను అనుసంధానం చేయనున్నారు. జిల్లాలోని ప్రతి పంచాయతీ పరిధిలో కనీసం వందమంది యువతకు నైపుణ్యాలభివృద్ధి శిక్షణతోపాటు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థల ద్వారా ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచనలు జారీ చేసింది.

పంచాయతీకి వంద మందికి..

రాష్ట్ర ప్రభుత్వాలకు జారీచేసిన సూచనల ప్రకారం జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీకి వందమంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడమే కాకుండా.. ఆయారంగాల్లో వారికి స్వయం ఉపాధి, లేదా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ప్రతి గ్రామపంచాయతీలో 15-35 సంవత్సరాల మధ్యగల వందమంది యువత జాబితాను రూపొందించాలి. వారిలో 45మంది యువతులు తప్పనిసరి. వీరిలో ఆసక్తిగల రంగంలో స్వయం ఉపాధికి లేదంటే.. ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతున్న రంగంలోనే పునశ్చరణకు నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. కొత్తగా ఉపాధి పొందడానికి శిక్షణ పొందుతున్న యువతకు కనీసం 200



గంటలు, ప్రస్తుతం ఉపాధి పొందుతున్న వారికి పునశ్చరణకోసం కనీసం 80గంటలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలని నిర్ణయించారు. గ్రామాల్లో శిక్షణకోసం నమోదు చేసుకున్న యువతకు శిక్షణ అందించడానికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణశిబిరాలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనేది సెప్టెంబరు 10వతేదీలోగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రకటించనుంది. ఈనైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన యువతకు మూడు మాసాల్లోనే ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పించాల్సి ఉంటుంది. నైపుణ్యాభివృద్ధి శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారిలో కనీసం 70శాతం మంది పరి శ్రమలు, సంస్థల్లో ఉద్యోగాలు, లేదా ప్రభుత్వ ప్రోత్సాహంలో స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనేది లక్ష్యం. ఇందుకోసం ప్రతి జిల్లాలో ప్రభుత్వమే ప్రత్యేక ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగ, ఉపాధికల్పనకు చర్యలు చేపట్టనున్నాయి. కేంద్ర ప్రభుత్వ దీనదయాల్ కౌశల్య యోజన, బ్యాంకుల శిక్షణ సంస్థల ద్వారా పెద్ద ఎత్తున గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని కేంద్రం నిర్ణయంమేరకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను గ్రామీణాభివృద్ధి సంస్థ రూపొందించనుంది.

జిల్లాలో 33వేల యువతకు ప్రయోజనం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, ఉద్యోగ శిక్షణకు చేపడుతున్న ప్రత్యేక కార్యాచరణ పథకం ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా దాదాపు 33వేల మందికి ప్రయోజనం చేకూరనుంది. జిల్లాలోని 16మండలాల్లో 18-35 సంవత్సరాల వయస్సుగల నిరుద్యోగ యువత సుమారు 2లక్షల మంది వరకు ఉంటారని అంచనా.. జిల్లాలో 334 పంచాయతీల్లో వందమంది చొప్పున 33,400 మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణకు కేంద్ర ప్రభుత్వ తోడ్పాటు అందడమే కాకుండా.. ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశాలు ఏర్పడనున్నాయి. హైదరాబాద్ నగరానికి సమీపంలోగల జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకోసం జిల్లా యంత్రాంగం ఇప్పటికే పలు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలతోపాటు ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నాయి. వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలకోసం ప్రయోగాత్మకంగా పర్మినెంట్ జాబ్‌సెంటర్‌ను కూడా ఏర్పాటుచేశారు. యాదగిరిగుట్ట, ఆలేరు, పోచంపల్లివంటి ప్రాంతాల్లో మహిళలకు చేతివృత్తులు, కుటీర పరిశ్రమలపై నైపుణ్య శిక్షణసైతం అందించే కార్యక్రమాలు చేపట్టింది. ఈ కార్యక్రమాల ద్వారా జిల్లాలో కనీసం 20వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోంది. అయితే ప్రస్తుతం తాజాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు చేయనున్న పంచాయతీకి వంద మందికి నైపుణ్య శిక్షణ, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనతో మరింత ముందుకు సాగుతుందని భావిస్తున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.




వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బీజేవైఎం మండల కమిటీ ఎన్నిక

చౌటుప్పల్: మండల బీజేవైఎం నూతన కమిటీని బీజేవైఎం మండల అధ్యక్షుడు ఎలుకరాజు వెంకటేష్ శనివారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా గుర్క కృష్ణ, కానుగు కొండల్, బంగ మధు, బొమ్మని రాజు, ప్రధాన కార్యదర్శులుగా చింతకింది కిషోర్, రామణగోని గణేష్, కార్యదర్శులుగా ఆల్మాసిపేట గౌతమ్, ఊడుగు శివ కుమార్, యాట ప్రవీన్, రావుల శంకర్, ఎల్లంకి శివ, కోశాధికారిగా కొల్లోజు విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా జినిగల లింగస్వామి, ఇట్టగోని రమేష్, కడగంచి వెంకటేష్, తమ్మకొండ చైతన్య, బాతరాజు శంకర్‌లు నియమితులయ్యారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు


చౌటుప్పల్‌లో వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు


భూదాన్‌పోచంపల్లిలో..

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. ప్రతి వాడలో జై గణేశ గణేశ అనే నినాదంతో హోరెత్తాయి. గణనాథునికి వాడవాడల మహిళలు పెద్దఎత్తున పూజలు చేశారు. గాంధీపార్కులో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. భరత్ నగర్, హైస్కూల్ తదితర ప్రాంతాల్లో మట్టి వినాయకులతో పాటు పేపర్‌తో తయారీ చేసిన వినాయకులను ప్రతిష్టించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం అన్ని రకాల చర్యలుచేపట్టింది. చౌటుప్పల్ సీఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుంది.

సంస్థాన్‌నారాయణపురం: వినాయక చవితిపర్వదినాన్ని మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా వివిధ రూపాల్లో ఉన్న వినాయకుని ప్రతిమను ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

వలిగొండ: మండలంలో వినాయక చవితి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

భూదాన్‌పోచంపల్లి: వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని పట్టణంలోని వీధివీధినా, గ్రామాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలుచేశారు. స్వామివారికి పత్రి, ఫలాలు, ఉండ్రాళ్లు సమర్పించుకున్నారు. మండపాల రంగురంగుల విద్యుద్ధీకరణతో కళకళలాడుతూ దర్శనమిచ్చాయి.

మండల కేంద్రంలోని నేతాజీ యూత్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద ప్రతిష్టించిన భారీ వినాయక విగ్రహం బాలాజీ వేంకటేశ్వరుడి రూపంలో దర్శనమిస్తూ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాడు. పోచంపల్లి చేనేత టైఅండ్‌డై అసోసియేషన్ వారు సృజనాత్మకతతో భారీ వినాయక విగ్రహాన్ని పల్లకీలో బోయలు మోస్తున్నట్లు పూర్తిగా చేనేత డిజైన్లను ప్రతిభింబించే విధంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం అందరినీ ఆకర్షిస్తోంది. లక్ష్మన్‌నగర్ కాలనీలోని సూర్య యూత్‌క్లబ్ వారు మట్టిగణపతిని, 101 యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన భారీ విగ్రహం అందరినీ ఆకట్టుకుంటోంది.

రామన్న పేట: మండలంలో వినాయక చవితి ఉత్సవాలను శుక్రవారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా మండలంతో పాటు పలు గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

యూత్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ మండల కేంద్రంలోని బంగారిగడ్డలో ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కేటాయించిన రూ.5 లక్షలతో చేపట్టిన గోల్డెన్ యూత్ భవన నిర్మాణ పనులను శనివారం సర్పంచ్ బొంగు లావణ్య ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్, యూత్ అధ్యక్షుడు ఎండి రఫీ, వార్డు సభ్యులు ఎండి. బాబాఫరీప్, ఎండి. ఘనీ, నాయకులు అతహార్ పాష, బి.మురళి, బాబు జాని, ఎంఎస్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

చౌటుప్పల్ టౌన్: మండల కేంద్రంలో శనివారం మదర్ థేరిస్సా జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎం.రమేష్ గౌడ్, ప్రతినిధులు డి.ప్రకాష్ గుప్త, గోశిక కరుణాకర్, అతహర్‌పాష, కె.బాస్కర్, ప్రశాంత్, బాబా షరీఫ్, కాసుల వెంకటేశం, జి.లక్ష్మణ్ గౌడ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

సంస్థాన్‌నారాయణపురం: విశ్వబ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని పలువురు విశ్వబ్రాహ్మణులు కోరారు. విశ్వబ్రాహ్మణ, విశ్మ కర్మ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వాయిళపల్లి గ్రామంలో శనివారం ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వల్లపోజు గణేష్ చారి, దానోజు వెంకట చారి, పోలోజు నర్సింహ, మల్లాచారి, యాదగిరి, గుంటోజు రాజు, వెంకటచారి, ఆందోజు బ్రహ్మాచారి, కుమారస్వామి, విష్ణువర్ధన్, వెంకటచారి, రాజు చారి తదితరులు పాల్గొన్నారు.

2019లో కాంగ్రెస్‌దే అధికారం

వలిగొండ: 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారం చేపడుతుందని కాంగ్రెస్ మండల పార్టీఅధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు కంకల కిష్టయ్యలు ఆశా భావం వ్యక్త చేశారు. శనివారం మండల కేంద్రంలో అతిథిగృహంలో గ్రామ శాఖ అధ్యక్షుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ గ్రామాన బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోలేపాక జానకి రాములు, జిల్లా కార్యదర్శులు గుండు దానయ్య, పాశం స్వామి, బత్తిని సహదేవ్, ఎంపీటీసీ బొడిగె మారమ్మ సాయిలు, నాయకులు రేగు శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్, బీసు వెంకటయ్య, బత్తిని లింగయ్య, పబ్బు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ: మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన సర్పంచ్ పడమటి మమత నరేందర్ రెడ్డి తమ కుమారుని పుట్టినరోజు సందర్భంగా చౌటుప్పల్‌లోని అమ్మానాన్న ఆశ్రమానికి రూ. 25వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కార్యదర్శి చిలుకమర్రి భాస్కర్, ఆశ్రమ నిర్వహకులు గిరి, శ్రీనివాస్, గణేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ: మండలంలోని పీఏసీఎస్ అర్రూర్ సంఘం సభ్యుడైన వేములకొండ గ్రామానికి చెందిన గోనె దేవయ్య ఇటీవల మృతి చెందాడు. సంఘం డివిడెండ్ ఫండ్ నుంచి రూ. 10వేల చెక్కును అతని కుటుంబ సభ్యులకు సంఘం అధ్యక్షుడు వారికి వాకిటి అనంతరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మంజుల వెంకన్న, మాడుగుల సురేష్, కట్ట సత్తయ్య, ఎలగందలు రవీందర్, లింగయ్య, సీఈవో రెబ్బాస్ నర్సింహ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

రామన్న పేట: గ్రామాల్లో వికలాంగులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని ఎన్‌సీఆర్‌డీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. శనివారం రామన్నపేటలో వికలాంగుల హక్కుల జాతీయవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 27, 28న సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మిర్యాల భాస్కర్, చంద్రయ్య, కె. వెంకటేశం, కొంగరి నర్సింహ, గడ్డం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలి

సంస్థాన్‌నారాయణపురం: సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి కోసం రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా పోరాటాలు నిర్వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ కోరారు. మండల కేంద్రంలో శనివారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో టీమాస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం వచ్చాక సకల జనుల సంక్షేమం తెస్తుందని ఆశించాం కానీ సకల జనుల కష్టాలు అలాగే ఉన్నాయని ఆయన అన్నారు. సమస్యల సాధన కోసం తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 29న భువనగిరిలో టీమాస్ ఫోరం ఆవిర్భావ సభకు నాయకులు ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు బద్దుల కృష్ణయ్య, గుంటోజు శ్రీనివాస చారి, వీరమళ్ల యాదయ్య, కుందారపు యాదయ్య, మందుగుల బాలకృష్ణ, మహేశ్వరం స్వామి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ: భువనగిరిలో ఈ నెల 29న జరిగే సామాజిక ప్రజాసంఘాల ఐక్య వేదిక జిల్లా ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ పిలుపునిచ్చారు. శనివారం పులిగిల్ల గ్రామంలో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి వాకిటి వెంకట్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు దొడ్డి భిక్షపతి, వివిధ ప్రజా సంఘాల నాయకులు వేముల జైపాల్, నర్సింహా, సత్తిరెడ్డి, చంద్రయ్య, ఆనంద్, చంద్రమౌళి, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: టీమాస్ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కీసరి నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శి మహ్మద్ పాషలు కోరారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన సీఐటీయూ సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో ఎం. యుగేందర్‌రెడ్డి, కె. మల్లేశం, ఈశ్వరయ్య, జంగయ్య, ముత్యాలు, నర్సిరెడ్డి, చంద్రమ్మ, యాదయ్య, శంకరయ్య, వెంకటేశం పాల్గొన్నారు.

రామన్న పేట: టీమాస్ ఫోరం ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని శనివారం రామన్నపేటలో తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ నీల్ల దయాకర్, టీమాస్ స్టీరికార్యక్రమంలో పబ్బత్తి లింగయ్య,జెల్లల పెంటయ్య, వేముల సైదులు, కందుల హనుమంతు, యాదాసు యాదయ్య, వనం ఉపేందర్, కల్లూరి నగేష్, బొడ్డుపల్లి బాలరాజు, బోయిని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వేముల మహేందర్

ఆక్రమించుకున్న దారిని పునరుద్ధరించాలని ధర్నా

రామన్న పేట: మండ లంలోని ఇస్కిల్ల గ్రామంలో సుజ ల్యాండ్ సోలార్ సంస్థ వారు ఆక్రమించుకున్న దారిని యధావిధిగా పునరుద్ధరించాలని కోరుతూ శనివారం ఇస్కిల్ల గ్రామ ప్రజలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పూర్వం నుంచి ఇస్కిల్ల గ్రామం నుంచి జనంపల్లి గ్రామానికి వెళ్లడానికి దారి ఉండేదని, ఈ దారిని సుజ ల్యాండ్ సోలార్ సంస్థ అధికారులు అధికారులతో కుమ్మక్కై దారిని ఆక్రమించుకొని మూసి వేశారని ఆరోపించారు. ఈ విషయమై అధికారులకు పలుమార్లు తెలిపిన ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా దారిని యధావిధిగా ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో కన్నెబోయిన అయిలయ్య, విజయభాస్కర్, ధనుంజయ, అశోక్, చంద్రయ్య, మీనయ్య, బందెళ్ల రాములు, ఉత్తరయ్య, లింగయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెషర్స్ డే వేడుకలు

రామన్న పేట: రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ బీబీసీవో సుదర్శన్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, ఎస్‌ఐ నాగన్న, లెక్చరర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దానగుణాన్ని అలవర్చుకోవాలి

చౌటుప్పల్: ప్రతి ఒక్కరూ దాన గుణాన్ని అలవర్చుకోవాలని ఎంపీటీసీ గోశిక సుమతి కోరారు. మండల కేంద్రంలో గోశిక లక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన షెడ్‌ను ఎంపీటీసీ గోశిక సుమతి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు సహాయం చేసే వారు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చింతల భూపాల్‌రెడ్డి, ట్రస్టు అధ్యక్షుడు గోశిక స్వామి, వార్డు సభ్యులు గోశిక కరుణాకర్, గోశిక అంజయ్య,అనిత, కోడి వనిత, గజం నర్మద, గోశికదినేష్ కుమార్, గోశిక కమల్నాథ్, కోడి విఘ్నేష్, మహేశ్వరం సత్తయ్య, రాధ కృష్ణ, కామిశెట్టి ప్రభాకర్, గంజి బాలయ్య, శ్రీనివాస చారి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

వలిగొండ: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగానిర్వహించాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సుర్కంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య గౌడ్, మండల అధ్యక్షుడు రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మైసోళ్ల మత్స్యగిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామికి బోనాలు

చౌటుప్పల్ టౌన్: మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలో శనివారం కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్నగోని విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు పిట్టల శంకరమ్మలు తెలిపారు. కార్యక్రమాల్లో బొడిగె ఆనంద్ గౌడ్, శివ శంకర్ గౌడ్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ వీటీ కాలనీలోని హనుమాన్ ఆలయంలో కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ పూజలు


సూర్యాపేటలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్


నల్లగొండలోని వివేకానంద కాలనీలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి పూజలు


సూర్యాపేటలో పూజలు చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి


భూదాన్‌పోచంపల్లిలో వినాయకుడిని దర్శించుకున్న విదేశీయులు


భువనగిరిలో..

కొలువుదీరిన బొజ్జ గణపయ్య





దండాలయ్యా... ఉండ్రాలయ్యా...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా రంగురంగుల మండపాల్లో విద్యుదీపాల వెలుగుల నడుమ గణపయ్య శుక్రవారం కొలువుదీరాడు. భక్తులతో ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. నవరాత్రుల ఉత్సవాలకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. అదేవిధంగా నల్లగొండ, సూర్యాపేట, భువనగిరిలో భారీ విగ్రహాలను నెలకొల్పారు. పలుచోట్ల మట్టి విగ్రహాలను ప్రతిష్టించగా, పేటలో కలెక్టర్ సురేంద్రమోహన్ మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. శుక్రవారం మోస్తారు వర్షం కురిసినప్పటికీ ఉత్సవాల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.


పోచంపల్లిలో వినూత్న రీతిలో..



భువనగిరి శివాజీనగర్‌లో...


నకిరేకల్‌లో విద్యా గణపతి


నల్లగొండలో మిగిలిన రామగిరిలో విగ్రహాలు


సూర్యాపేటలో గణనాథులను మండపాలకు తరలిస్తున్న దృశ్యం


సూర్యాపేటలో హనుమాన్ రూపంలో గణనాథుడు






What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these

2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these

3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these

4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these

5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these

6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these

7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above

8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these

9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5

10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11-15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if

(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$

(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$

13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$

14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$

15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
